మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

శనివారం 8 జూన్ 2024 పేజీలు 8

## నకిలి, కాలం చెల్లిన విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**- వ్యవసాయ అధికారి**



**గోపాలపేట మేజర్ న్యూస్ :** నకిలీ కాలం చెల్లిన విత్తనాలు విక్రయిస్తే విత్తన డీలర్ల దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ హెచ్చరించారు మండల పరిధిలోని బుద్ధారం పోలికే పహాడ్ చాకలి పల్లి ఏదుట్ల గ్రామాలలో విత్తన డీలర్ల దుకాణాలను తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా దుకాణదారులకు పలు సూచనలు చేశారు రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని కల్తీ నకిలీ విత్తనాలను విక్రయించవద్దని విత్తనాలు తీసుకున్న రైతులకు రసీదు ఇవ్వాలని ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువ విక్రయించవద్దని కృత్రిమ విత్తనాలు కొరత సృష్టించరాదని లేబుల్ ప్యాకింగ్ లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొని పడుతుందని బిటి-3 పత్తి విత్తనాలు అమ్మవద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారితో పాటు రాములు, యాదయ్య తదితరులున్నారు.

# బడిబాటలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

**- జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్**





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలనే సంకల్పంతో ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని అధికారులు అందరు నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహన్, ముసిని వెంకటేశ్వర్లుతో కలిసి సంబంధిత శాఖాధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో చదువు మధ్యలో మానేసిన విద్యార్థులు తిరిగి పాఠశాలల్లో చదువుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పత్తి పొలాల్లో పనిచేసేందుకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఎక్కువమంది డ్రాప్ అవుట్స్ అవుతుండడంతో చదువులో వెనకబడుతున్నారన్నారు. బాల కార్మికులు కూడా ఎంత మంది ఉన్నారు, ఎక్కడెక్కడ పని చేస్తున్నారో సంబంధిత అధికారులు వివరాలు సమర్పించాలని ఆదేశించారు. బడి మానేసిన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేందుకు ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల నుంచి ఒకటవ తరగతిలో, ప్రాథమిక పాఠశాలల నుంచి ఆరో తరగతిలో ఎంత మంది విద్యార్థులు చేరుతున్నారో పక్కా వివరాలు ఎప్పటికప్పుడు సేకరించి పంపాలని ఆదేశించారు. ఏ ఒక్క విద్యార్థి బడి బయట ఉండకుండా పాఠశాలల్లో చదువుకునేలా మండల స్థాయిలో, గ్రామ స్థాయిలోనూ సంబంధిత అధికారులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించుకుని ఆ వివరాలు ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. పాఠశాలల్లో గతంలో ఎంత మంది పిల్లలు ఉండేవారు, ఈ విద్యా సంవత్సరం ఎవరెవరు రావడంలేదనే వివరాలు ఉపాధ్యాయులు, సంబంధిత ప్రధానోపాధ్యాయులకే ఎక్కువగా తెలుస్తుందని వారి సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు.. సీఆర్పీలు ఇప్పటికే ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లో చదువుకునేలా అవగాహన కల్పిస్తుండడంతో వారు వంద శాంతం మెరుగైన పనితీరు కనబరిచేలా విద్యాశాఖ అధికారులు తరచూ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కస్తూర్బా పాఠశాలల్లో సీటు లభించని అమ్మాయిలకు ఆయా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే విధంగా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పిల్లలు బడి మధ్యలో మానేయడానికి తల్లిదండ్రులు చెబుతున్న కారణాలు, ఏర్పడుతున్న ఇబ్బందులు ఏమిటో తెలుసుకొని వాటిని పరిష్కరించాలని చెప్పారు. అదేవిధంగా పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులు ఇంటర్, పాలిటెక్నిక్ మరియు పై చదువులు చదువుకొనుటకు అవగాహన కల్పించాలన్నారు. పిల్లలను బడికి పంపకుండా పనిలో పెట్టుకుంటే చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకుంటామో తెలియజేసే అంశాలతో కరపత్రాలు ముద్రించి పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫలితంగా జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించే అవకాశం ఉందన్నారు. ఈనెల 12న పాఠశాలలు ప్రారంభమయ్యే రోజు నుంచే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య మరియు నోట్ పుస్తకాలను అందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు తెలియజేశారు.. గత విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో చివరి నుంచి రెండో స్థానంలో ఉండడంతో ఈ విద్యా సంవత్సరం మెరుగైన స్థానాన్ని సాధించేందుకు ఇప్పటి నుంచే ఆయా పాఠశాలలకు జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి పర్యవేక్షణ చేయనున్నట్లు చెప్పారు. బడిబాట సందర్భంగా నిర్వహించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరి తోడ్పాటుతో మన జిల్లా అక్షరాస్యతలో ముందుండేలా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం మండలాల వారీగా విద్యార్థుల వివరాలు, బడిబయటి విద్యార్థుల సంఖ్య, బడిబాట విజయవంతానికి చేసిన ప్రణాళికలు వివరాలు సంబంధిత మండల విద్యాధికారులు, ఎంపీడీవోలు, పుర కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఆర్డిఓ రామచందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఇందిర, ఇతర జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎం ఈ ఓ లు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో నియమ నిబంధనలను పాటిస్తూ వందశాతం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ఈనెల 9న జరిగే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటల నుండి 10 గంటల లోపు పరీక్షా కేంద్రంలో హాజరు అవ్వాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ పై శుక్రవారం ఉదయం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ , డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఇచ్చిన నియమ నిబంధనలను తూ.చ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలో అనుమతి లేదని స్పష్టంగా వివరించారు. ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలో అనుమతించాలని 10 గంటలకు గేట్ లు మూసి వేయాలని అన్నారు. 9.30 నుండి బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని సూచించారు. పరీక్ష అయిపోయే వరకు మెడికల్ ఎమర్జెన్సీ ఉంటే తప్ప మధ్యాహ్నం 1.00 గంటకు ముందు ఏ ఒక్క అభ్యర్థిని పరీక్షా కేంద్రం నుండి బయటకు పంపడానికి వీలు లేదని తెలిపారు. బాధ్యతలు అప్పగించిన అధికారులు, సిబ్బంది ఎలాంటి పొరపాట్లు, నిర్లక్ష్యానికి తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, ఒక్క తప్పు జరగడానికి వీలు లేదని హెచ్చరించారు. పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్ తీసుకువెళ్ళడానికి అనుమతి లేదని తెలిపారు.అధికారులు ఒకరోజు ముందుగానే కేటాయించిన పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు పరిశిలించుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలో కనిపించే ప్రతి ఒక్కరి అధికారిక గుర్తింపు కార్డులు, హాల్ టికెట్ లు పరిశీలించాలి. పరీక్షల నిర్వహణకు సంబంధం లేని ఏ ఒక్కరూ పరిసరాల్లో కనిపించడానికి వీలు లేదన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు. అధికారులు, ఇన్విజిలేటర్లు సైతం ఫోన్ కానీ డిజిటల్ గడియారం కానీ తీసుకువెళ్ళడానికి అనుమతి లేదని తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో ఎలాంటి వాహనాలు నిలపడాని వీలు లేదని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే మాత్రం చర్యలు కఠినంగా ఉంటాయనీ హెచ్చరించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ రూట్ ఆఫీసర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బందికి ప్రొజెక్టర్ ద్వారా బాధ్యతలు, నియమ నిబంధనలను వివరించారు. రూట్ ఆఫీసర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో

**3 పథకాలు సాధించిన క్రీడాకారుడు డి.నవీన్**



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటి క్స్ పోటీలలో 03 పతకాలు బంగారు పతకం, కాంస్య పతకం, రజత పతకం ను సాధించిన అల్లీపురం క్రీడాకారుడు డి.నవీన్ ఈ నెల 6 నుండి 7 వరకు వరంగల్ పట్టణం, హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10 వ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్షిప్- 2024 పోటీలలో సీనియర్ కేటగిరీలో, డెకతలోన్ విభాగంలో చిన్నచింతకుంట మండలం అల్లీపురం గ్రామానికి చెందిన బాలస్వామి కుమారుడు డి.నవీన్ మొదటి విజేతగా నిలిచి బంగారు పతకం సాధించాడు. అదేవిధంగా 110 మీటర్ల హార్డిల్స్ విభాగంలో కూడా తృతీయ విజేతగా నిలిచి కాంస్య పతకం సాధించడం జరిగింది. అదేవిధంగా 4ఐ400 మీటర్స్ రిలే రన్నింగ్ విభాగంలో “ద్వీతీయ” విజేతగా నిలిచి “రజత పతకం” సాధించడం జరిగింది. ఈ సందర్భంగా డి. నవీన్ కి, మహబూబ్ నగర్ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి యస్.శ్రీనివాసులు, మాజీ స్పోర్ట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర రెడ్డి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా అల్లీపురం గ్రామ మాజీ సర్పంచ్ యం.రఘువర్ధన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వి.విష్ణుమూర్తి మరియు గ్రామ ప్రజలు, యువకులు హర్షం వ్యక్తం చేస్తూ, డి.నవీన్ కి శుభాకాంక్షలు తెలియజేసి, ఇలాంటి పతకాలు మరెన్నో సాధించి మన గ్రామానికి, రాష్ట్రానికి దేశానికి మంచి పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు.

## తాయిక్వాండో సమ్మర్ కోచింగ్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ ల ప్రధానం



**ఐజ, మేజర్ న్యూస్ :** అయిజ పట్టణంలో తాయిక్వాండో వేసవి శిక్షణ శిబిరంలో మే నెల 01 వ తారీఖు నుండి మే నెల 31 వరకు 30 రోజుల పాటు నిర్వహించారు "తాయిక్వాండో " శిక్షణ తరగతులకు హాజరైన సుమారు 100 మంది విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో శుక్రవారం మాస్టర్ మధుకుమార్, మాస్టర్ శేక్షావలి ఆచారి, మాస్టర్ సుధీర్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్ లు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వలన మానసికంగా, శారీరకంగా బాల, బాలికలు ధ్రుడంగా తయారవుతారని ఈ సందర్భంగా వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

### నా గెలుపులో మాజీమంత్రి నిరంజన్ రెడ్డి కృషి మరువలేనిది - ఎం.ఎల్.సి నవీన్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నా గెలుపులో మాజీమంత్రి నిరంజన్ రెడ్డి కృషి మరువలేనిదని ఎం.ఎల్.సి నవీన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదారాబాద్ లోని నిరంజన్ రెడ్డి స్వగృహంలో నూతన ఎం.ఎల్.సి నవీన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి తనను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరంజన్ రెడ్డి అధికారపార్టీ ఎన్ని కుట్రలు చేసి తమ ప్రజాప్రతినిధులను ప్రలోభపెట్టిన వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని తన రాజకీయ చతురతతో నన్ను గెలిపించారని ఆయన అన్నారు. వారి మార్గదర్శనం ప్రకారం జిల్లా అభివృద్ధి కోసం పనిచేస్తానని స్థానిక సంస్థల నాయకుల హక్కుల కోసం పోరాడుతానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి దంపతులు నవీన్ రెడ్డి దంపతులను సన్మానించి అభినందనలు తెలిపారు.

## నాగుపామును పట్టివేసిన కృష్ణసాగర్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని తిరుమల హిల్స్లోని కూలర్ రవి సాగర్ ఇంట్లోకి శుక్రవారం నాగుపాము చోరబడింది . ఇంటి యజమాని కూలర్ రవి సాగర్ రెండు డాబర్మాన్ పెంపుడు కుక్కలను పెంచుకుంటున్నారు. నాగుపామును చూసి కుక్కలు అరవసాగాయి. కుక్కల అరుపులకు నాగుపాము పక్కనే ఉన్న దానిమ్మ చెట్టు పైకి వెళ్ళింది. ఇది గమనించిన రవి సాగర్ నాగుపామును గుర్తించి వెంటనే స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కృష్ణ సాగర్ కు సమాచారం అందించారు. అతను ఘటన స్థలానికి చేరుకుని నాగు పామును బంధించాడు. అనంతరం ఫారెస్ట్ ప్రాంతంలో వదిలేశాడు . ఈ సందర్భంగా కృష్ణసాగర్ మాట్లాడుతూ.... వర్షాకాలం సమీపించడంతో ఇంటి గేట్లకు ఎలాంటి రంధ్రాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటిలో కప్పలు కనబడితే వెంటనే బంధించి దూరంగా విసిరివేయాలని ఆయన తెలిపారు.

### చౌడాపూర్ మండల లింగన్నపల్లి గ్రామంలో పిడుగుపాటుకు గురై ఐదు గేదలు మృతి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** చౌడాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతి అనుబంధ గ్రామ పంచాయితీ ఐన లింగన్నపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట లాలు తండ్రి ఎర్రన్న అనే నిరుపేద రైతు కి చెందిన 5గేదెలు పిడుగు పాటుకు గురై మృతి చెందిన సంఘటన ఆ గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. నిరుపేద రైతు ఐన లాలు కనీసం 7 లక్షల వరకు నష్టపోయిన సందర్భంగా నిరుపేద ఐన లాలు నీ ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలి

### - అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. జిల్లాలో ఎన్ని కుటుంబాలకు మిషన్ భగీరథ నీళ్ళు వస్తున్నాయి, ఎంత మోతాదులో వస్తున్నాయి, ఇంకా నల్ల కనెక్షన్లు రాని కుటుంబాలు ఉన్నాయి అనే వివరాలను తెలుసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వే చేయాల్సిందిగా ఆదేశించింది. ఇదే కార్యక్రమము పై శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఇప్పటికే శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మొబైల్ అప్లికేషన్ చేసే విధానం గురించి వివరించారు. ఈ మొబైల్ అప్లికేషన్ సర్వే కోసం జిల్లాలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీలకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రతి ఇంటికి నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లకు సంబంధించి ప్రస్తుత పరిస్థితి తెలుసుకోవడానికి మొబైల్ అప్లికేషన్ ద్వారా సర్వే పక్కాగా చేయాలన్నారు. సర్వేలో ప్రతి గ్రామం లేదా మున్సిపాలిటీ లో ఎన్ని ఇళ్లకు మిషన్ భగీరథ కనెక్షన్లు ఉన్నాయి, ఎన్ని ఇళ్లకు లేవు, ఉన్న కనెక్షన్లలో ఎన్ని పనిచేస్తున్నాయి అనే సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఈ సర్వే పారదర్శకంగా పూర్తి చేయాలని, మున్సిపాలిటీల్లో ఇంటింటికీ ఎక్కువ కనెక్షన్లు ఉంటే ఇంట్లో సభ్యుల వివరాలను ఎంట్రీ చేయాలన్నారు. మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు, మేజర్ పంచాయతీల్లో ఎంపీడీవో, ఎంపీవోలు మానిటరింగ్ చేయాలన్నారు. సమావేశంలో మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీర్ మేఘా రెడ్డి, ఇంచార్జి డిఆర్డిఓ నాగేంద్ర, జిల్లా పంచాయతీ అధికారి రమణ మూర్తి, ఎంపీడిఓ లు, ఎంపీవోలు, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు, సీసీ లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు - జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ఈనెల 9వ నిర్వహించనున్న గ్రూప్- 1 ప్రిలిమినరీ రాత పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వనపర్తి జిల్లాలో 17 పరీక్ష కేంద్రాల వద్ద సిఆర్పిసి 144 సెక్షన్ విధించడం జరుగుతుందని, ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఆమె తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టు పక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడవద్దని , పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. పరీక్షా సమయానికి 2 గంటల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆమె సూచించారు.

## జిల్లాలో టీజీ పి ఎస్ సి గ్రూప్ వ్రాత పరీక్ష జరిగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### పరీక్షా కేంద్రాల వద్ద 105 మంది పోలీస్ లతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు - జిల్లా ఎస్పీ రితిరాజ్ ఐపీఎస్



**గద్వాల మేజర్ న్యూస్ :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి జి పి ఎస్ సి ) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున అన్ని రకాల భద్రతపరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ వివరించారు. జోగుళాంబ గద్వాల్ జిల్లాలో తేది: 09-06-2024 (ఆదివారం) నాడు (టి జి పి ఎస్ సి ) గ్రూప్-%×% ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా 105 మంది పోలీస్ సిబ్బందితో పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలు గద్వాల్ టౌన్-11, గద్వాల్ రూరల్-1 ఎర్రవల్లి-2 కలవు. మొత్తం 5231 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో తేది: 09-06-2024 నాడు ఉదయం 06:00 గం: నుండి మధ్యాహ్నం 1:00 గం: వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కావున పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 100 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు మరియు పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మూసి వేయాలని, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్స్ పెట్టరాదు. అభ్యర్థులును ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పరీక్షా సమయానికి 1:00 గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా ఎస్పీ సూచించారు. (టి జి పి ఎస్ సి )గ్రూప్- %×% పరీక్ష వ్రాసే అభ్యర్థులకు సూచనలు పరీక్ష సమయం ఉదయం 10:00 నుండి మద్యాహ్నం 01:00 గంటల వరకు, నిర్వహించబడుతుందిపరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు బయోమెట్రిక్ మాదిరిగా ఫింగర్ ప్రింట్ తీసుకోవడం జరుగుతుంది వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించవలసిందిగా సూచించారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు /డ్రైవింగ్ లైసెన్స్ /ఓటర్ గుర్తింపు కార్డు / ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉందన్నారు. పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను ఎగ్జామ్ హాల్లోనికి అనుమతి ఇస్తారని, 10 గంటలకు ఎగ్జామ్స్ సెంటర్ గెట్ మూసి వేయడం జరుగుతుందని 10 గంటల తర్వాత ఒక్క సెకండ్ ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని పరీక్ష కేంద్రం లోనికి అనుమతించడం జరగదు. డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ లో ఉన్న నిబంధనలు అభ్యర్థులు చదువుకొని వాటిని పాటించాలని సూచించారు. చివరి నిమిషంలో వచ్చి ఇబ్బంది పడకుండా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అభ్యర్థులకు సూచించారు. పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు, సెల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు, వాచ్లు, క్యాలిక్యులేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు. అభ్యర్థులను మెటల్ డిటెక్టర్ ద్వార పరిశీలించి పరీక్షా కేంద్రంలోనికి పంపించడం జరుగుతుంది. అభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికెట్, మరియు (బబ్లింగ్) బ్లూ, బ్లాక్, బాల్ పెన్స్ మాత్రమే తీసుకురావాలని సూచించారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్ చేసినట్లు తేలితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత ఎక్స్గ్రేసియ చెక్కును అందజేసిన ఏవో సతీష్



**గద్వాల మేజర్ న్యూస్ :** ఇటిక్యాల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ ఈ సంవత్సరం జనవరి నెలలో అనారోగ్యం చేత మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎం ప్రసాద్ కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రితిరాజ్, ఆదేశాల మేరకు ఏవో సతీష్ ఎనిమిది లక్షల రూపాయల భద్రత ఎక్స్ గ్రేసియ చెక్కును అందించారు. పెన్షన్ మరియు ఇతర ప్రయోజనాలను త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని మరియు వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ నాగేంద్ర, సీనియర్ అసిస్టెంట్ వినోద్ మరియు ఎం ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు ధ్వంసమైన రైస్ మిల్లును పరిశీలించిన

### జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత - మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల మండలం గోనుపాడు గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఇమాన్ రైస్ మిల్లు గత రెండు మూడు రోజుల నుండి ఈదురుగాలులు బారీగా రావడంతో ధ్వంసమై విషయం తెలుసుకున్న జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తో కలిసి పరిశీలించారు. అలాగే మనుషులకు ఎలాంటి ప్రమాదం జరుగలేదని అడిగి తెలుసుకున్నారు. మిల్లు యజమాని కఫిల్ ను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు,కౌన్సిలర్ నరహరి గౌడ్,ఎల్లప్ప,మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు, నాగేంద్ర యాదవ్, జమ్మిచేడు సురేష్,కొటేష్, ఆనంద్,కొత్త గణేష్, సి.వై.అనిల్,కురవ శ్రీనివాసులు,కుమ్మరి నారాయణ,తిమ్మయ్య తదితరులు ఉన్నారు.

## నీట్ విద్యార్థులకు సన్మానం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జే. ప్రీతి కాత్యాయని డా,, శ్రీకాంత్ 603 /720 మొదటి ప్రయత్నం లోనే, యస్.యస్.సి బ్యాచ్ 2021-22 మరియు నవజ రాణి %ణ/శీ% అనంత్ రెడ్డి 539 /720 యస్.యస్.సి బ్యాచ్-2020- 2021 జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ 2024 ఫలితాలలో అద్భుతమైన ఫలితాలను సాధించడం సంతోషదాయకమనీ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థుల్ని ఘనంగా సన్మానించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయ బృందం కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణానికి చెందిన కౌసల్య షాపింగ్ మాల్ రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి మద్దిమడుగు పోయి వస్తుండగా కుమ్మరోనిపల్లి కి అతి సమీపంలో గల బిర్జి లో బోల్తా పడి నాది అతివేగంతో వచ్చిన కారు ఆ బ్రిడ్జిలో పడిపోయింది ఇద్దరు ముగ్గురికి గాయాలయ్యాయి నట్లు సమాచారం వారిని అచ్చంపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించినారు.

## మర్రిపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మర్రిపల్లితండాలో నర్సరీ, పంచాయతీ రికార్డులు, పాఠశాలను ఎంపీడీవో ఇసాక్ హుసేన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడతూ హరితహారంలో భాగంగా గ్రామపంచాయతీలకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం మొక్కలు నాటాలని అన్నారు. నర్సరీలో పిచ్చి మొక్కలను తొలగించి ఏపుగా పెగిన మొక్కల వేర్లు భూమిలోకి వెళ్లకుండా మొక్కలను గ్రీడింగ్, సిట్టింగ్ చేయాలని అన్నారు. వర్షకాలం కావడంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..



**వెల్దండ :** బక్రీద్ పండుగ అనే పద్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి పశు వులను కఠిన చర్యలు తీసుకుంటామని వెల్దండ హెడ్ కానిస్టేబుల్ శంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దండ మండలం కొట్ర గేట్ వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా శంకర్ రెడ్డి మాట్లాడుతూ. బక్రీద్ సందర్భంగా పశువులు తరలించకుండా వాహనాల తనిఖీ చేస్తున్నందున వాహనదారులు తనిఖీకి సహకరించాలన్నారు. తనిఖీ లలో సిబ్బంది కృష్ణ తదితరులు ఉన్నారు.

# రైతులకు నకిలి విత్తనాలు అమ్మితే చర్యలు

**- బివ్యవసాయశాఖ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్**



**చారకొండ:** మేజర్ న్యూస్(జూన్ 7) మండలంలో రైతులకు నకిలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకొంటామని మండల వ్యవసాయశాఖ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్ అన్నారు. శుక్రవారం పర్టిలైజర్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి మండల వ్యవసాయశాఖ అధికారి చిన్నహసేన్ యాదవ్ హజరై మాట్లాడారు. ప్రతి విత్తన డీలర్ తమ వద్ద వున్న విత్తనాలు కంపెని వారిగా ఎంత స్టాక్ వున్నది. ఎంత అమ్మకాలు జరిగినవి, ఎంత నిలువ వున్నది వాటి వివరాలను ప్రతి రోజు మండల వ్యవసాయశాఖ అధికారికి తెలియ జేయాలని అన్నారు. ప్రతి రోజు స్టాక్ బోర్డును అప్డేట్ చేయాలని స్టాక్ రిజిస్టర్ లో వున్న వివరాలు స్టాక్ బోర్డుకు సరిపోవాలని అన్నారు. వ్యాలిడిటి వున్నవి మాత్రమే అమ్మాలని వ్యాలిడిటి ముగిసినవి అమ్మితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్ వద్ద స్టాక్ ఎక్కడి నుండి వచ్చినవి వాటి వివరాలతో పాటు ఇన్వాయిస్లు, కంపెనీ సోర్స్ సర్టిఫికేట్ తప్పని సరిగా వుండాలని డీలర్లకు సూచించారు. మిత్తనాలు ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకొంటామని అన్నారు. గ్రామాల్లో ఎవరైన ఇతర ప్రాంతాల నుండి వచ్చి విత్తనాలు అమ్మితే మండల వ్యవసాయశాఖ అధికారికి లేదా ఎస్ఐ గారికి సమాచారం అందిచాలని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య - ఎంపీడీవో ఆంజనేయులు

**- పాఠశాలకు ఏకరూప దుస్తులు పంపిణీ**



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ఉంటుందని పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పిం చాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా లింగాలలోని అభివృద్ధి వనరుల కేంద్రంలో జిలుగు పల్లి తండా, బాకారం, రాంపూర్, కేసీ తాండ, సూరాపూర్ ,ఎంసీ తాండ ,మానాజీపేట గ్రామాల పాఠశాలకు విద్యార్థులకు ఇవ్వడం కోసం ఏకరూప దుస్తులను ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం కృషి చేస్తూ కల్పిస్తున్న మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తుల పంపిణీ ,ఉచిత పుస్తకాలు ,నోట్ బుక్కులు, విద్యార్థులు చదువులు రాణించేందుకు ప్రభుత్వ చేయూత అందిస్తున్నదని అన్నారు. బడి బయట పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాఠశాలలకు ఈనెల 12 పాఠశాలల పునః ప్రారంభం నాటికి అన్ని పాఠశాలలకు ఏకరూప దుస్తులు అందజేయనున్నట్లు ఎంఈఓ చంద్రుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బాలస్వామి, లింగాల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పర్వతాలు, మహిళా శక్తి కుట్టు కేంద్రం మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలు పరిష్కరించాలి

**- జడ్పీ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన డబుల్ బెడ్రూం కాలనీవాసులు**



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మిషన్ భగీరథ మంచినీటి సమస్య పరిష్కారానికి, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి జిల్లా పరిషత్ నుండి నిధులు మంజూరు చేయాలని డబుల్ బెడ్రూం కాలనీవాసులు జడ్పీ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయానికి కాలనీవాసులు వెళ్లి చైర్మన్ దృష్టికి డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. కాలనీలో కొన్ని బ్లాకులకు మాత్రమే మిషన్ భగీరథ మంచినీటి సౌకర్యం ఉందని, మిగతా బ్లాక్ లకు మంచినీటి సౌకర్యం లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, సిసి రోడ్లు, వీధిలైట్ల సమస్య ఉందని చెప్పారు. సెప్టిక్ ట్యాంక్ లేక బహిర్భూమికి పొలాల్లోకి వెళ్తున్నారని, రాత్రి సమయాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తెచ్చారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించిన మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ సమస్య ఉండడంతో లబ్ధిదారులు డబుల్ బెడ్రూం కాలనీకి రావడం లేదని, వనపర్తి పట్టణంలోనే అద్దెకు ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జడ్పీ నిధులు కేటాయించి మిషన్ భగీరథ పనులు, సెప్టిక్ ట్యాంక్ పనులు ప్రారంభించి కాలనీ సమస్యలు పరిష్కరించాలని జడ్పీ చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుధాకర్ రెడ్డి, మండ్ల రాజు, సాయిలీల, మునీరుద్దీన్, శ్రీనివాసులు, వినోద్, గౌడ్, రాజేశ్వరి, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా బెల్లం పట్టివేత, ఇద్దరిపై కేసు నమోదు....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భారీగా సారా బెల్లం పట్టుబడిన సంఘటన కల్వకుర్తిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాలు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుర్మిద్ద క్రాస్ రోడ్డులో కారులో అక్రమంగా బెల్లం తరలిస్తున్నట్లు సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు నిఘ ఉంచి పట్టుకున్నట్లు సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు. పట్టుబడిన కారులో 12బ్యాగుల్లో 360 కిలోల బెల్లం, 40 కిలోల అలం, నాలుగు లీటర్ల నాటుసారా గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. బెల్లం, అలం, కారు విలువ రూ. 3 లక్షలు ఉంటుందన్నారు. కొత్తపల్లి తండాకు చెందిన కాట్రావత్ రవి, వెంకటాపూర్ తండాకు చెందిన జగన్ నాయక్‌ల పై కేసు నమోదు చేసినట్లు సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు. బెల్లాన్ని వెంకటాపూర్ తండాకు తరలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తనిఖీలో సిబ్బంది మహేష్, నార్య, రఘు, బిక్షపతి తదితరులు ఉన్నారు.

# ఏకరూప దుస్తులు అప్పగింత



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం నుండి పంపిణీ చేయనున్న ఏకరూప దుస్తులను మండల మహిళా సమాఖ్య టైలర్ సభ్యులు అప్పగించిన క్లాత్ను కుట్టి శుక్రవారం మొత్తం 1169 యూనిఫాంలను మండల విద్యాధికారి శంకర్ నాయక్, ఎంపీడీవో ఇసాక్రానసేన్లకు అందజేయడం జరిగిందని ఏపీఎం బాలచందర్ తెలిపారు. ఈసందర్భంగా ఎంఈవో శంకర్ నాయక్ మాట్లాడుతూ ఒక జత యూనిఫామ్లు విద్యార్థులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా వున్నాయని అన్నారు. మిగత ఒక జత యూనిఫాం క్లాత్లను ప్రభుత్వం నుండి రాగానే మండల మహిళా సంఘాల టైలర్ సభ్యులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పి యాదయ్య గౌడ్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి ఆవు మృతి



**గండీడ్ మేజర్ న్యూస్:** శుక్రవారం కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి ఆవు మృతి చెందిన ఘటన గండీడ్ గ్రామంలో జరిగింది. గండీడ్ గ్రామానికి వేపూరి చేన్నయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు అతనికి చెందిన ఆవు పిడుగుపాటుకు గురై మృతి చెందింది. ఆవు విలువ 60 వేల వరకు ఉంటుందని తమను ప్రభుత్వ ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

## వరుసగా కురుస్తున్న వర్షాలతో ఆందోళన చెందుతున్న రైతులు,

**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో గురువారం రాత్రి వర్షం కురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు, రైతులు తమ తమ వ్యవసాయ పొలాల్లో పత్తి విత్తనాలను వేసుకున్నారు, అయితే వేసిన విత్తనాలకు వర్షం ఉపయోగమైనప్పటికీ వరుసగా కురుస్తుండడంతో వేసిన విత్తనాలు మొలకెత్తుతాయో లేదు అని రైతులు ఆందోళన చెందుతున్నారు, ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు ఎక్కువగా పత్తి విత్తనాలను సాగు చేసుకుంటున్నారు, వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల విత్తనాలు మొలకెత్తకపోతే తిరిగి విత్తనాలు వేయడానికి మళ్లీ పత్తి విత్తనాలు కొనవలసి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు, ర బి సీజన్లో చేసిన మిర్చి, వేరుశెనగ పంటలు దిగుబడి రాక రైతులు అప్పుల్లో చిక్కుకున్నారు, ఈ ఖరీఫ్ సీజన్లోనైనా పంట దిగుబడి ఎక్కువగా వచ్చి అప్పులు తీరుతాయని ఎంతో ఆశతో పత్తి పంటను సాగు చేయగా వరుసగా కురుస్తున్న వర్షానికి రైతులు దిక్కుతో చని స్థితిలో ఉన్నారు, అయితే ఈ వర్షము బోర్ బావుల్లో భూగర్భ జలాలు పెరగడానికి చెరువులు, కుంటలు, నిండటానికి ఎంతో ఉపయోగకరంగా ఉందని రైతులు అంటున్నారు.

## రైతులకు అవగాహన సదస్సు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల రైతులకు ఖరీఫ్ సీజన్ పంటల గురించి ఈనెల 10వ తేదీన అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు శుక్రవారం వ్యవసాయ అధికారిని తనూజ తెలిపారు. ఇట్టి సదస్సును వంగూరు గేట్ సమీపంలోని వైవి ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సదస్సులో మండల రైతులు ఖరీఫ్ సీజన్ లో ఎలాంటి పంటలను సాగు చేస్తారో వాటిపై విత్తనాల ఎంపికతో పాటు ఎరువులు మందుల వాడకం క్రిమిసంహారక మందుల పిచికారి తదితర విషయాలపై పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మండల రైతులు తప్పనిసరిగా ఈ సదస్సుకు హాజరు కావాలని ఏవో కోరారు.

## కాలువ కబ్జా పై అధికారులు పరిశీలన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలో సర్వేనెంబర్ 760 లో ఏర్పాటు చేసిన వెంచర్ లో కుమ్మరి కుంట కాల్వను కొందరు కబ్జా చేసి వెంచర్ ఏర్పాటు చేశారని కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు శుక్రవారం ఇరిగేషన్ డిఈ ప్రియాంక, జేఈలు రాఘవేందర్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డిలు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు కాల్వను క్షుణ్ణంగా పరిశీలించి ఫిర్యాదు దారుడు గోరటి శ్రీనివాసులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు, కాల్వను వెంచర్ లో కలుపుకున్నారని అధికారులు నిర్ధారించారు, కబ్జా చేసిన కాలువను యధావిధిగా ఉండేలా చూడాలని వెంచర్ నిర్వాహకులకు అధికారులు సూచించారు, చెరువులు, కుంటలు, కాల్వలను ఆక్రమించుకొని వెంచర్లు ఏర్పాటు చేయొద్దని తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, ఈ విషయంపై ఉన్నత అధికారులకు నివేదిస్తామని అధికారులకు నివేదిక ఇస్తామని అధికారులు పేర్కొన్నారు.

## మీ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలి
### - ప్రధానోపాధ్యాయులు డి.వెంకటేష్



**మక్తల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని అనుగొండ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేస్తూ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించాలని,ప్రభుత్వ బడులలో చదువులు మీ పిల్లల జీవితాలకు వెలుగులు నింపుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వెంకటేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లలిత ,అంబిక,లింగమ్మ, ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్ ,టైటస్ పాల్ పాల్గొన్నారు.

## గ్రూప్ -1 పరీక్ష ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** టిజిపిఎస్సి ద్వారా ఈనెల 9న నిర్వహించనున్న గ్రూప్ -1 పరీక్ష ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, పరీక్ష వ్రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష వ్రాసే అభ్యర్ధుల కోసం కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ నెల 9వ తేదిన జరిగే గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు 14 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయము 10.30 గంటల నుండి మద్యాహ్నం 01.00 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, సుమారు 5233 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరగుతున్నారని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష హాలుకు హాల్ టికెట్ తో పాటుగా ఆధార్ కార్డు, పాస్ పోర్ట్, పాన్ కార్డ్, ఓటరు ఐడి కార్డు, ఇతర ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి మరియు బ్లూ / బ్లాక్ బాల్ పాయింట్ పెన్ ను తప్పనిసరిగా తీసుకెళ్లాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఎవ్వరికి కూడా మొబైల్ ఫోన్లు అనుమతించ బడదని, చీఫ్ సూపరిండెంట్లకు మాత్రమే అత్యవసర సేవలకు అనుమతించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్ళేందుకు అనుమతించబడదని, పరీక్ష హాలును వదలి వెళ్ళే ముందు, అభ్యర్ధి ఓఎంఆర్ ఆన్సర్ షీట్ ను ఇన్విజిలేటర్కు అందజేయాలని, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్ ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాలు నుండి బయటకు అనుమతించబడరని, అభ్యర్థి ఎవరైనా తన బయోమెట్రిక్ ను ఇవ్వకపోతే వారి ఓఎంఆర్ ఆన్సర్ షీట్ మూల్యాంకనం చేయబడదని తెలిపారు. చేతులకు మెహంది, టాటూలతో పరీక్షకు వెళ్లకూడదని, ఒకవేళ ఉంటే బయోమెట్రిక్ చేయుటకు తంబ్ ఇంప్రెషన్ పడకపోవచ్చునని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్దులు షూస్, సాక్స్ ధరించరాదని, కేవలము చెప్పులు మాత్రమే ధరించాలని, పరీక్ష కేంద్రములోనికి ప్రవేశించడానికి ఉదయము 09.00 గంటల నుండి 10.00 గంటల వరకు అనుమతి ఉంటుందని, ఉదయం 10.00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైననూ పరీక్ష హాలు లోనికి అనుమతించబడరని, పరీక్ష కేంద్రము మెయిన్ గేట్ ఉ.10.00 గం.లకు మూసి వేయబడుతుందని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా కేంద్రం యొక్క ఖచ్చితమైన ప్రదేశాన్ని తెలుసుకోవాలని కోరారు. పరీక్ష కేంద్రములోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైలు ఫోన్ లు, కాలిక్యులేటర్లు, చేతి గడియారాలు, బంగారు ఆభరణాలు, హాండ్ బ్యాగ్ లు, బ్లూటూత్ డివైస్ లు, పెన్ డ్రైవ్ లు, రైటింగ్ ప్యాడ్ లు, తెల్ల కాగితాలు అనుమతించబడవని తెలిపారు. పరీక్ష వ్రాసే అభ్యర్థుల సౌలభ్యం కోసం, సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత హెచ్చరిక బెల్ మోగించబడుతుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్దులు ఈ సూచనలు తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో కోరారు.

## పెద్దరాయినేని చెరువును పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

### - నీళ్లు పారేదెట్ల చూస్తేనే గుండె చెరువు శీర్షికన సూర్య లో వచ్చిన వార్తకు స్పందన



**లింగాల, మేజర్ న్యూస్:** అభివృద్ధికి నోచుకోని పెద్దరాయినేని చెరువు, శాశ్విత పనులకు వేధిస్తున్న నిధుల కొరత, ఏళ్లుగా మరమ్మతులు కరువుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పతాక శీర్షికన (మే 23) సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకు ఇరిగేషన్ అధికారుల నుండి చక్కని స్పందన లభించింది. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగియడంతో శుక్రవారం ఇరిగేషన్ డిఈ చందు నాయక్ ఏఈ పరమేష్ లింగాల శివారులోని పెద్దరాయుడు చెరువును రైతులతో కలిసి పరిశీలించారు. ఈ చెరువుకు మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల గత కొన్నేళ్లుగా గాయకట్టు రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆయకట్టు రైతు కొండమోని సత్యం అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు. రెండేళ్ల క్రితం కురిసిన వర్షాలకు ఈ చెరువు అలుగు కొట్టుకుని పోవడంతో పాటు కుడి ,ఎడమ కాలువాలకు గండ్లు పడ్డాయని అన్నారు. ఆయకట్టు కాలువలు పూడిపోయి పంటలకు సాగునీరు అందించేందుకు అవరోధంగా ఉందన్నారు. చెరువు రెండు తూములు మరమ్మత్తులు లేక తూములు నుంచి నీరు లీక్ అవుతుండగా చెరువులో నీళ్లు వృధాగా పోతున్నాయని వాపోయారు. అలుగు కుంగిపోవడంతో దాని కింద తూము నుంచి వచ్చిన భూగర్భ కాలువ పూడుచుకొని పోయి నీళ్లు పారకపోవడంతో రైతులకు సాగునీరు అందడం లేదని తెలిపారు. అలుగు కుంగిపోయి పెద్ద గండి పడిందని పెద్ద వర్షం గనక వస్తే అడుగు కొట్టుకొని పోయే ప్రమాదం ఉందని, వివిధ సమస్యలను అధికారులు దృష్టికి తెచ్చారు. ఆయకట్టు రైతులకు శాశ్వత ప్రయోజనాలు చేకూర్చే విధంగా చెరువుకు మరమ్మత్తు పనులు చేపట్టి అభివృద్ధి పరచాలని అధికారులను కోరారు. చెరువును అభివృద్ధి పరిచి రైతుల సమస్యలను పరిష్కరించడంలో భాగంగా పెద్దరాయినేని చెరువు మరమ్మత్తు పనుల కోసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందజేయనున్నట్లు ఇరిగేషన్ డిఈ చందులాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు కటికే బాబు, పెద్ద చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కలు తొలగించి తూములకు మరమ్మత్తులు చేపట్టండి







**మక్తల్,మేజర్ న్యూస్ :** మక్తల్ మండల కేంద్రంలో పెద్ద చెరువు తూములు పూర్తిగా పాడైపోయినవని ఈ విషయములో అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు అని ప్రస్తుతము వర్షాకాలము ప్రారంభం కావడంతో చెరువులోని నీరు వృధాగా పోవడానికి ఆస్కారం ఉన్నది కావున పెద్ద చెరువు ఆయకట్టు కింద ఐదు వందల ఎకరాల కాస్తూ జరుగుతుందని రైతులు నష్టపోతారు, కాబట్టి ఇకనైనా ఇరిగేషన్ అధికారులు చెరువులు సందర్శించి తూములకు మరమ్మత్తు పనులు చేపట్టడం ఎంతైనా అవసరం ఉంది.అని తూములు పాడైపోవడంతో పొలాలకు నీళ్లు వదలడానికి ఇబ్బందికరంగా మారుతున్నది.అదే విధంగా చెరువు నుంచి పొలాలకు నీళ్లు వెళ్లేందుకు కాల్వలు కూడా సరిగ్గా లేవు, దానితోపాటు కోట్ల రూపాయలతో మక్తల్ పెద్ద చెరువును మినీ ట్యాంకుబండుగా గత ప్రభుత్వం మార్చినది, కానీ చెరువు కట్టపై పిచ్చి చెట్లు ఏపుగా పెరిగి నడవడానికి ఇబ్బందిగా ఉండడంతో రాత్రి వేళలో దొంగల భయంతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. కావున ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టను పరిశీలించి పనులు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు ఒకవేళ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే రైతు పక్షపాతిగా రైతులతో పనులు పూర్తి చేసే వరకు ఇరిగేషన్ ఆఫీసును ముట్టడిస్తామని అన్నారు.

## గ్రూపు 1 ప్రిలిమ్స్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు సిద్ధం.

### - ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విద్యా రాణి,



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** టి జి పి ఎస్ సి నిర్వహించే గ్రూపు %×% ప్రిలిమ్స్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బిజినపల్లి మండలం పరిధిలోని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విద్యా రాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.09/06/2024న ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించే ఈ పరీక్షకు అభ్యర్థులను 10 గంటల తర్వాత పరీక్ష హాల్ లోకి పంపుటకు అనుమతి లేదని తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు మీ హాల్ టికెట్ తో పాటు ఏదేని ఒక ఒరిజినల్ ఐడి ప్రూఫ్ ( ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు మొదలైనవి)ను తీసుకురావాలి. పరీక్ష రాయడానికి బ్లాక్ అండ్ బ్లూ బాల్పెన్ మాత్రమే తెచ్చుకోవాలి. పరీక్ష హాల్ లోకి సెల్ ఫోన్స్, బ్లూటూత్, స్మాట్ వాచెస్,కాల్క్యులేటర్స్, లాగ్ బుక్స్, మెహందీ, రింగ్స్, చైన్స్ ఇతరత్ర ఎలక్ట్రానిక్ డివైసెస్, గాడ్ బెల్టు మొదలైన వాటికి అనుమతి లేదు. షూస్ వేసుకొని పరీక్షకు రాకూడదు. మీ హాల్ టికెట్ మీద మీరు మూడు నెలలలోపు దిగిన పాస్ ఫోటో సైజు ఫోటోను స్టిక్ చేసుకొని రాగలరని తెలియజేశారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే తగిన చర్యలు



**వంగూరు మేజర్ న్యూస్ :** నకిలీ విత్తనాలు అమ్మితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వ్యవసాయ అధికారిని తనూజ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని విత్తన డీలర్ల షాపులను తనిఖీ చేయడం జరిగింది. ఖరీఫ్ లో రైతులకు కావలసిన విత్తనాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని నకిలీ విత్తనాలను అమ్మితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోష్ పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన ప్రణతి సిందేను సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామానికి చెందిన పత్రికా విలేఖరి, న్యాయవాది మాధవరావు కుమార్తె ప్రణతి సిందే ఎం.బి.బి.ఎస్ లో సీటు సాధించడంతో శుక్రవారం అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు వారి స్వగృహంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ విద్యాపర్తి అయిన వనపర్తిలో మంచి విజ్ఞులు అయిన విద్యార్థులు మంచి మార్కులతో వనపర్తి పట్టణానికి, జిల్లాకు పేరు తెస్తున్నారని వారిని ప్రోత్సహిస్తూ అఖిలపక్ష ఐక్యవేదిక పలుమార్లు సన్మానించారు. విద్యార్థి, విద్యార్థినిలను ప్రోత్సహించడంలో ఐక్యవేదిక ముందుంటుందని మంచి మార్కులు, సీట్లు వచ్చిన ప్రతి విద్యార్థిని, ప్రోత్సహిస్తూ వారిని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఐక్యవేదిక కోరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు రమేష్, గోపాలకృష్ణ, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్, ఆనంద్, బొడ్డుపల్లి సతీష్, మాధవరావు దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ పోరాటాలకు సిద్ధం కావాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ




**మేజర్ న్యూస్ పెంట్లవెల్లి :** పేదలు ఇండ్లు ఇండ్ల స్థలాల సమస్యలపై తీవ్రంగా బాధపడుతున్నారని వారి కొరకు భూ పోరాటాలకు ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు.శుక్రవారం సిపిఎం జిల్లా శిక్షణ తరగతులు కొల్లాపూర్ మండలం, సింగోటం లో మూడవరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలిస్తామని హామీ ఇచ్చారని దానిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో దేవాదాయ భూములు అసైన్మెంట్ భూములు చాలా ఉన్నాయని వాటన్నింటినీ పేదలకు పంపిణీ చేయాలని కోరారు. గతంలో సిపిఎం నాయకత్వంలో జిల్లాలో అనేక ప్రాంతాలలో గుడిసెలు వేశారని ఆ సందర్భంగా కేసులు కూడా అయ్యాయని వాటిని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజా పరిపాలన నిర్వహిస్తామన్న రేవంత్ రెడ్డి పేద ప్రజలకు స్థలాలు ఇచ్చి, పోడు భూములకు పట్టాలిచ్చి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు బి ఆంజనేయులు, కే గీత, దేశనాయక్, శ్రీ ఆంజనేయులు, మండల కార్యదర్శి బి శివవర్మ, తారా సింగ్, సలీం,జల్లాపురం సురేందర్, సంజీవ్, కార్తీక్ జిల్లా కమిటీ సభ్యులు ఈశ్వర్, దశరథం నరసింహ పాల్గొన్నారు.

# ఉమామహేశ్వరంలో కొండపై జాలు వాతుతున్న జలపాతాలు

## ఆలయంలో భక్తుల రద్దీ





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైలం ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో గురువారం వివిధ ప్రాంతాల నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉమామహేశ్వర దేవస్థానం కొండలపై నుండి చెట్ల మధ్యల నుండి జాలు వాడుతున్న నీటితో ఆహ్లాదకరమైన వాతావరణంలో భక్తులు పరవశించిపోయారు. భక్తులు జలపాతం కింద స్నానాలు చేస్తుఆనందం వ్యక్తం చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు నిర్వహించే నిత్య అన్నదాన కార్యక్రమంలో దాదాపు వెయ్యి మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యాసంస్థల పునర్ ప్రారంభ సందర్భంగా

## విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడిపించాలి. పి.డి.ఎస్.యూ



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** విద్యాసంస్థల పునర్ ప్రారంభ సందర్భంగా విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడిపించాలనీ పిడిఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. నారాయణపేట జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ కు పిడిఎస్ యు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు విద్యను అభ్యసించడానికి రావాలంటే వారికి రవాణా సౌకర్యం చాలా అవసరం.రవాణా సౌకర్యం సరిగా లేకపోతే మధ్యతరగతి విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేసే పరిస్థితి ఒకపక్క ఉన్నదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ప్రయాణికులకు ఫ్రీ బస్సు ప్రయాణం పెట్టడంతో బస్సులు కిక్కిరిసిపోతున్న పరిస్థితి ఈ ప్రభావం విద్యార్థుల మీద ఎంతగానో చూపించే పరిస్థితి కూడా ఉన్నందున, అందుకు ఆర్టీసీ డిఎం అధికారులు చొరవ తీసుకొని విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా.విద్యార్థులకు అనుకూలంగా క్లాసెస్ ప్రారంభమై టైం కు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ లని నడిపించాలని కోరామని అన్నారు. తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను ఆర్టీసీ డిఎం సాయిసుధా కు ఇవ్వడం జరిగిందని. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు బన్నీ,మహేష్, లాలేష్,అశోక్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మహిళ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన..ఏఎస్ఐ శ్రీ దేవి




**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని వైదిక పాఠశాలలోని సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పొక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహలు మరియు తదితర అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీ దేవీ మాట్లాడుతూ... ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్యవివాహలను ప్రోత్సహించరాదని అలాంటివారు ఎవరైనా ఉంటే షి టీమ్, సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ అలాగే భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు, ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షి టీమ్ పోలీసులు శ్రీ దేవి, బాలరాజ్ విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# విత్తన కొనుగోలులో రైతులు జాగ్రత్త వహించాలి

## - గంగారం క్లస్టర్ ఏ ఈ ఓ ఫరీద్



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** ఖరీఫ్ లో రైతులు సాగు చేసే విత్తనాలు కొనేముందు జాగ్రత్తలు వహించాలని గంగారం క్లస్టర్ ఫరీద్ రైతులకు సూచించారు శుక్రవారం మండల పరిధిలోని గంగారం రైతు వేదికలో రైతులకు విత్తనాల కొనుగోలు పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు కొనే రైతులు విత్తనాల ప్యాకెట్ మీద డేట్ అఫ్ ప్యాకింగ్, డేట్ అఫ్ టెస్టింగ్ డేట్ అఫ్ %వఞజూఱతీఎ% చూసుకొని విత్తనాలు కొనాలని మరియు %+జూూజ% అప్రూవల్ చూసుకోవాలని గంగారం క్లస్టర్ %ూజుూ% ఫరీద్ చెప్పారు లూజు విత్తనాలను ఎవ్వరు కూడా కొనకూడదని ఎవరైనా గ్రామంలో లూజు విత్తనాలు అమ్మితే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా వరికొయ్యలను రైతులవ్వరు కూడా కాల్చకూడదు దీని వలన పర్యావరణ కాలుష్యం తో పాటు నెలలోని పోషకాలు మొక్కలకు అందవు అని వివరిం చడం జరిగింది. వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు సత్యనారాయణ మట్టి పరీక్షల గురించి క్లుప్తంగా వివరించారు గంగారం గ్రామంలో 100 మట్టి పరీక్షలు సేకరిచాము వాటి ఫలితాలు వచ్చేవరంలో ఇస్తామని చెప్పారు. వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త చరన్ తేజ గంగారం గ్రామం దత్తత గ్రామం కాబట్టి రైతులకి మొక్కజొన్న,జొన్న,వరి విత్తనాలను గంగారం గ్రామానికి ఒక రైతుకి ఉచితంగా ఇస్తామని చెప్పడం జరిగింది. వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త భాను శ్రీ ఉద్యాన పంటలు కూరగాయల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు చరణ్ తేజ , సత్యనారాయణ భానుశ్రీ , %ూజుూ% ఫరీద్ పాషా మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్.



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శకు వెళ్ళిన జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత. స్థానిక మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తో కలిసి ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అక్కడ వైద్య సిబ్బంది రిజిస్టర్ పట్టికను పరిశీలించి,రోగుల వివరాలను ఆసుపత్రి సుపర్ డెంట్ నవీన్ క్రాంతి ని సరిత అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వస్తే డాక్టర్లు, సిబ్బంది పట్టించుకుంటున్నారా అంటూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగులను,గర్భిణి స్త్రీలను జెడ్పి చైర్ పర్సన్ సరిత ఆప్యాయంగా మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డ్ లలో అడ్మిషన్ ఉన్న రోగులకు చికిత్స అందించడంలో వైద్య సిబ్బంది ఎలా స్పందిస్తూన్నారో,సమయానికి వైద్య సేవలు అందిస్తున్నార రోగులను అడిగి తెలుసుకుని, వైద్య సిబ్బంది సమయం పాలన పాటిస్తూ,రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సిబ్బందికి హెచ్చరించారు. అలాగే ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సంబంధించిన పూర్తి వివరాలు,సిబ్బందికి సంబంధించిన కాంట్రాక్టు ఏజెన్సీల వివరాలు అందజేయాలని జెడ్పి చైర్ పర్సన్ సరిత సూపరిడెంట్ నవీన్ క్రాంతి కి తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి సభ్యులు గంజిపేట్ శంకర్,మధుసూదన్ బాబు,కౌన్సిలర్ నరహరి గౌడ్,ఎల్లప్ప,మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు, నాగేంద్ర యాదవ్, జమ్మిచేడు సురేష్,కొటేష్, ఆనంద్,కొత్త గణేష్,దినేష్, బి.ఆర్.ఇమ్మనేయిల్, సి.వై.అనిల్,కురవ శ్రీనివాసులు,కుమ్మరి నారాయణ, తిమ్మయ్య, జమ్మిచేడు రాము, రవి ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అడ్మిషన్ ప్రక్రియను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ




**మక్తల్ మేజర్ న్యూస్ :** మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 2024-25 విద్యాసంవత్సరానికై ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని జూన్ 14వ తేదీ వరకు ఈ ప్రక్రియ ఉంటుందని మఖ్తల్ పట్టణ వివిధ గ్రామాల మండలాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం ఎన్నో ఏళ్ళుగా సుదీర్ఘ పోరాటం చేసిన తరువాత వచ్చిన ఈ సువర్ణావకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కళాశాల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను వెంటనే పూర్తి చేసేలా చూడాలని సూచించామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంబంధిత అధికారులు కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నగర్ ఉపాధ్యక్షుడు నిఖిల్,సంయుక్త కార్యదర్శి వినయ్, శరణ్,రాజు పాల్గొన్నారు.

## మూగజీవాలను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున, పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారుల సమన్వయంతో జిల్లాలో మూడు చెక్ పోస్ట్ ల ను నిర్వహించి ఎలాంటి అక్రమ తరలింపునకు పాల్పడకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. బక్రీద్ పండుగను శాంతి పూర్వకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి ప్రణాళికలతో కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలో గోపాల్పేట మండలంలోని బుద్దారం గండి దగ్గర, పెద్దమందడి మండలం నేషనల్ హైవే మోజర్ల దగ్గర, పెబ్బేరు బైపాస్ దగ్గర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు ఆమె వెల్లడించారు. జిల్లాలోని ప్రధాన పశువుల సంతలో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. పశువులను ఒకచోట నుండి మరొక చోటికి తరలించడానికి పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు. పశువుల సంతలో కొనుగోలు చేసిన పశువులను తీసుకొని వస్తున్నట్లయితే వాటిని అమ్మినా వారి వివరాలు, సంబంధిత పశువైద్యాధికారి ధ్రువీకరించిన ఆరోగ్య, రవాణాకు అనుమతి పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రవాణా చేస్తున్న సమయంలో పశువులకు ఎలాంటి హాని తలపెట్టిన, హింసించిన చట్టప్రకారం తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు, పశుసంవర్ధక శాఖ అధికారులకు ఉంటుందన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలు చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. పండగలు పూర్తయ్యే వరకు అదనంగా పెట్రోలింగ్ వాహనాలతో జిల్లా అంతటా నిఘా పెట్టినట్లు తెలిపారు. జిల్లా ప్రజలకు శాంతి పూర్వకమైన వాతావరణం కల్పించేందుకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారన్నారు. శాంతిభద్రతల సమస్యలు లేని జిల్లాగా గుర్తింపు పొందడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో జిల్లా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు, 100, లేదా కంట్రోల్ రూమ్ 63039 23200 కు సమాచారం అందించాలని ఆమె అన్నారు.

## గాదిర్యాల్ లో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు





**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాదిర్యాల్ లో గత మూడు రోజులుగా జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాలను రథోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ గ్రామ ప్రజా ప్రతినిధుల సమక్షంలో కంకణం కట్టుకొని ఉత్సవాల్లో పనిచేసిన కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆలయం హుండీని లెక్కించగా 2 లక్షల 16 వేలు నగదు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరామ్ రెడ్డి. ఉప సర్పంచ్ రామకృష్ణ. ఎంపిటిసి కోట్ల రాములమ్మ. గోపాల్ టీచర్. హనుమయ్య టీచర్. అంజనా చారి. సి బాలరాజ్. లక్ష్మీ కాంత్ రెడ్డి. చౌదరి నారాయణ. పుట్టి శంకరయ్య. శీలం హనుమయ్య. కోమటి నారాయణ. కోమటి సురేష్.%ఎష్ట%శ్రీనివాసులు. కటికే చందర్.గుండల కృష్ణయ్య. కోమటి కృష్ణయ్య. డి కృష్ణయ్య. కె శ్రీనివాసులు. బుగ్గయ్య. మేస్త్రి హనుమయ్య.%జు%. అంజిలయ్య. గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐజా మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ప్రభాకర్



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వేణి సోంపురం గ్రామానికి చెందిన యం ప్రభాకర్ కు అలంపూర్ మాజీ శాసనసభ్యులు సెక్రెటరీ ఎస్ ఏ సంపత్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శాసనసభ మరియు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టికి చేసిన విస్తృత సేవలకు గుర్తింపుగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి వచ్చిందని తెలియజేశారు. పార్టీకి ఇప్పటి వరకు చేసిన సేవలకు ఇది మంచి గుర్తింపు అని రాబోయే కాలంలో యువతను కాంగ్రెస్ పార్టీ తరపున పని చేసేలా నా శాయశక్తులా కృషి చేయాలని అన్నారు అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ నాకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు గాను మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు షేక్షవళి, జిల్లా యన్ ఎస్ యూ ఐ నాయకులు దీపక్ మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం వచ్చి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు నా శాయశక్తుల పార్టీ కోసమే కృషి చేస్తానని అన్నారు అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రభాకర్ ను యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్తీక్, సంపత్ కుమార్, రాజు మరియు నవీన్ లు సన్మానించడం జరిగింది.

## విట్లాపూర్ లో పిడుగు పడి ఇద్దరు మృతి





**దామరగిద్ధ మేజర్ న్యూస్ :** విఠలాపూర్ గ్రామంలో మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో భారీ వర్షానికి పిడుగుపాటుకు ఇద్దరు వేరు వేరు కుటుంబాల్లో మృతి చెందిన సంఘట చోటుచేసుకుంది గ్రామస్తుల కథనం ప్రకారం బోరబండ ఆశన్న (58 )బోరబండ కౌసల్య (54 )వీరు ఆశన్న పొలంలో పత్తి విత్తనాలు నాటేందుకెళ్ళి వర్షం రావడం తో చెట్టు కింద కూర్చున్న సమయంలో పిడుగు పడి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది స్వల్ప గాయాలతో మృతుడు బోరబండ ఆశన్న భార్య సైదలమ్మ కు ఎడమ చేతు కాలడం ఆశన్న మనుమరాలు శ్రావణి 9 సంవత్సరాలు చేతులు కాలి కలడం జరిగింది వీరి మరణాలతో ఇరు కుటుంబాలు విషాదఛాయలు అలుముకున్నాయి.

## పాఠశాల మౌలిక వసతులపై నివేదిక తయారు చేయండి..



**వెల్దండ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు తగు నివేదిక తయారు చేయాలని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి . ఎంఈఓ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండలం పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలల హెచ్ఎంలచే సమావేశం నిర్వహించారు. ఇప్పటికే ప్రభుత్వం ద్వారా పాఠశాల అకౌంట్లో రూ. 25 వేల జమ చేయడం జరిగిందన్నారు. కొన్ని పాఠశాలలో అవసరమైన ఇప్పటికే జరిగాయన్నారు. పాఠశాలలో అవసరమైన మరిన్ని వసతుల కల్పనకు నివేదిక రూపొందించి త్వరగా అందజేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు ,ఉపాధ్యాయులు, పాఠశాలల చైర్మన్ లు పాల్గొన్నారు.

సూర్య



# నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో లెగో ప్లేగ్రౌండ్

## జూన్ 7 నుంచి 16వ తేదీ వరకు - 5 నుంచి 14 ఏళ్ల పిల్లలకు అవకాశం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈ వేసవిలో పిల్లలలో సృాఎజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యంగా నెక్సస్ హైదరాబాద్ మాల్లో లెగో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేశారు. ఈ ప్లే గ్రౌండ్ జూన్ 7 నుంచి 16వ తేదీ వరకు ఉంటుంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్ర తొమ్మిది గంటల వరకు తెరిచి ఉంటుంది. 5 నుంచి 14 ఏళ్ల పిల్లలందరికీ ఈ ప్లేగ్రౌండ్లోకి అవ కాశం ఉంది. హైదరాబాద్ మాల్లో ఆడేందుకు, సమయాన్ని వెచ్చించేందుకు వేసవి సెలవులు ఉత్తమ సమయం. ఆట అనేది కేవలం విశ్రాంతి కోసం మాత్రమే కాదు. ఇది ఒక సూపర్ పవర్. పిల్లలలో ఉత్సుకతను పెంచుతుంది. జీవితకాల అభ్యాస అనుభ వాలను అందిస్తుంది. లెగో బ్రిక్స్ పిల్లలలో సృాఎజనాత్మకతను పెంచుతుంది. పిల్లలు ఔత్సాహిక వ్యోమగామి అయినా, సూపర్ హీరో అభిమాని అయినా, వర్ధమాన శాస్త్రవేత్త అయినా, హ్యారీ పోటర్ ప్రేమికుడు అయినా ఈ ప్లే గ్రౌండ్ ప్యాషన్ జోన్లు ప్రతి ఒక్కరికీ ఏదో ఒక దాన్ని అందిస్తుంది. సైన్స్, టెక్నాలజీ ఔత్సాహికులు లెగో స్టెమ్ ల్యాబ్ని అన్వేషించవచ్చు. నెక్సస్ హైదరాబాద్ మాల్లోని ఈ సంవత్సరం లెగో ప్లేగ్రౌండ్లో ఎన్నో ఆహ్లాదకరమైన విషయాలు ఉన్నాయి. ఫ్రెండ్స్ జోన్తో స్పేస్ సిటీ.. పిల్లలు సరికొత్త స్పేస్ బేస్ రూపొందించడానికి అవకాశం పొందుతారు. సూపర్ హీరో స్క్వాడ్ జోన్.. పిల్లలు తమ స్పేస్ బేస్ను చెడు శక్తుల నుంచి రక్షించుకోవడానికి, ఇష్టమైన నిన్జాస్, హ్యారీ పోటర్, స్టార్ వార్స్, మార్వెల్, డీసీ నుంచి సూపర్ హీరో స్పేస్షిప్స్, యాక్షన్ మెచ్లు మరిన్నింటితో నిండిన సూపర్ హీరో స్క్వాడ్ను నిర్మించే అవకాశాన్ని పొందుతారు. ఎక్స్ప్లోరర్స్ జోన్.. పిల్లలు తమకు ఇష్టమైన స్పేస్ ఎక్స్ప్లోరేషన్ వెహికల్స్ స్క్వాడ్ను నిర్మించవచ్చు. ఇక లెగో గుడ్డీస్.. పిల్లలందరూ వెళ్లేటప్పుడు

# ప్రారంభమైన హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ జెమ్ ఫెయిర్ 2024

హైదరాబాద్, మేజర్ న్యూస్; ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ జెమ్ ఫెయిర్ (హెచ్ జెఎఫ్) యొక్క 16వ ఎడిషన్ నేడు హాల్ 4, హైటెక్స్ హైదరాబాద్లో ప్రారంభమైనది. హెచ్ జెఎఫ్2024 ను ఒక ప్రీమియర్ ఈవెంట్గా ఇన్ఫార్మా మార్కెట్స్, ఇండియా నిర్వహిస్తుంది. 2030 నాటికి రత్నాలు, ఆభరణాల ఎగుమతులను యుఎస్ 75 బిలియన్ డాలర్ల కు (రూ.6.2 లక్షల కోట్లు) పెంచాలనే భారతదేశం యొక్క ప్రతిష్టాత్మక లక్ష్యానికి ఇది మద్దతు ఇస్తుంది. ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమ ప్రారంభోత్సవం జె పరిమళ హనా నూతన్, ఐపీఎస్ , జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ (టిబిసి ); మహేందర్ తాయల్, హెచ్ జె ఎంఏ అధ్యక్షుడు; కైలాష్ చరణ్ జీ, జంట నగరాల జ్యువెలర్ అసోసియేషన్ అధ్యక్షుడు; జగదీష్ పర్షద్ వర్మ, తెలంగాణ బులియన్, జెమ్ జ్యువెలరీ ఫెడరేషన్ ప్రెసిడెంట్; ముఖేష్ అగర్వాల్, ఎగ్జిబిషన్ కన్వీనర్, హెచ్ జె ఎంఏ; పరస్మల్ రాంకా, తెలంగాణ పాన్ బ్రోకర్ జ్యువెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు; అశోక్ షెర్మల్ జైన్, అధ్యక్షుడు, పాట్ మార్కెట్ జ్యువెలర్స్ అసోసియేషన్; సచిన్ జైన్, రీజినల్ సీఈఓ వరల్డ్ గోల్డ్ కౌన్సిల్, ఇండియా; సుమేష్ వధేరా, మేనేజింగ్ డైరెక్టర్, ఏఓజె ; రాజేంద్ర జైన్, మేనేజింగ్



డైరెక్టర్, ఎస్ వి ఎ ఆర్ గ్రూప్; యోగేష్ ముద్రాస్, మేనేజింగ్ డైరెక్టర్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా; పల్లవి మెహ్రా, సీనియర్ గ్రూప్ డైరెక్టర్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా, పంకజ్ షెండే, గ్రూప్ డైరెక్టర్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా. సమక్షంలో ఘనంగా జరిగింది. భారతదేశంలోని ఇన్ఫార్మా మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ మన సాంస్కృతిక వారసత్వంలో లోతుగా పాతుకుపోయినది రత్నాలు మరియు ఆభరణాల పరిశ్రమ. ఇది వినియోగం మరియు ఎగుమతి రెండింటిలోనూ కీలక పాత్ర పోషిస్తుంది. హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ జెమ్ ఫెయిర్ వంటి ఈవెంట్లు ఈ రంగంలో భారతదేశం యొక్క నైపుణ్యాన్ని వెల్లడి చేస్తూనే ఉన్నాయి.. అని అన్నారు

## ఎన్డీఏ కూటమి విజయం దేశానికి గొప్ప మలుపు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కిందికుంట వాకర్స్ అసోసియేషన్ సీతారాం కొండపల్లి మాస్టర్ ఆధ్వర్యంలో దేశంలో ఎన్ డి ఏ కూటమి రావడం ఇరు రాష్ట్రాలకు శుభ పరిణామం అని తెలియజేసినారు. ఈ సందర్భంగా వారు కలిసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సీతారామరాజు మాట్లాడుతూ మళ్లీ ప్రధాని మోడీ గారి నాయకత్వంలో దేశం అద్భుతంగా ముందుకు వెళుతుందని అన్నారు. శాంతిభద్రతలతోటి సుభిక్షంగా దేశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చామల కిరణ్ రెడ్డికి అభినందనల వెల్లువ



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ ధర్మకర్త బసిగూడెం జంగారెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన శుభ సందర్భంగా గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాతంగి యాదగిరి , జంగయ్య గౌడ్, గోపాల్ ముదిరాజ్ ,సోమనాథ్ రెడ్డి మొదలగు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'చిత్రాడ' కవితకు పురస్కారం



ముషీరాబాద్,మేజర్న్యూస్ : చిత్రాడ కిషోర్కుమార్(విజయవాడ)రాసిన 'మహాప్రస్థానానికి మరో మహదారి'కవిత్వం వాసా ఫౌండేషన్ నిర్వహించిన కవితల పోటీలో ప్రత్యేక బహుమతిని గెలుచుకుంది. తెలంగాణప్రభుత్వ పూర్వ సలహాదారు ,రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి చేతులమీదుగా చిత్రాడ నగదు పురస్కారాన్ని అందుకున్నారు. 'చిత్రాడ'ను డా.కేవీ అభినందించారు. డా.వాసా ప్రకాశ్ ,కే.మీనాక్షి ఈ పోటీలను డా.వాసా ప్రభావతి శాస్త్రి జయంతిని పురస్కరించుకుని నిర్వహించారు. బహుమతులను త్యాగరాయగానసభలో ప్రదానం చేసారు.



కేవీ రమణారావుకు అరుదైన గౌరవం : భారత్ ఆర్ట్స్ ,ఏబీసీ ఫౌండేషన్ అధినేత కేవీ రమణారావుసార్క్ జర్నలిస్టు ఫోరంలో పాల్గొన్నారు. నేపాల్డిప్యూటి ప్రైమినిస్టర్ నారాయణ్ ఖాజీ, నేపాల్ మాజీ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారిలతో కలసి ఒకే వేదికను కేవీ రమణారావు , నసీరుద్దీన్, యుసుపుద్దీన్లు పంచుకున్నారు. కేవీరమణారావును అతిథులు అభినందించారు. –ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్

## 9న 'సుస్వరసుగుణ కళాభారతి'



ముషీరాబాద్,మేజర్న్యూస్ : సుస్వర సుగుణకళాభారతి వ్యవస్థాపకులు డా.రవిమన్యు ఆధ్వర్యంలో లవకుశ సినిమా స్వర్ణోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ వేడుక త్యాగరాయగానసభలో ఈనెల 9న మధ్యాహ్నం 1గం.–రాత్రి 9గం.వరకు ఈ సంబరాలు జరుగుతాయి.గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావనీ–వినయ్కుమార్ దంపతులను,అఖిల రాజేష్ దంపతులను, రంగనాథ్,స్వామి రెడ్డిలను ఈ కార్యక్రమంలో సత్కరించనున్నారు ఈ సందర్భంగా సినీసంగీత విభావరి ఉంటుంది

## హెచ్ 1 బి వీసాల పేరిట రూ 78 లక్షలకు టోకరా

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వీసాల పేరిట అమాయకుల నుండి డబ్బులు వసూలు చేసి తప్పించుకు తిరుగుతున్న ' అనగా కెరియర్ సొల్యూషన్ ' సంస్థ ప్రతినిధులను గురువారం అరెస్టు చేసినట్టుగా నారాయణగూడ ఎస్సై షఫీ తెలిపారు. వివరాల్లోకెళ్తే.... గత నెల మే 22న శేరి లింగంపల్లి కి చెందిన సిహెచ్ సురేష్ తన భార్య హరిత హెచ్ 1 బి వీసా కోసం ఫేస్బుక్ ద్వారా హిమాయత్ నగర్ లోని అనగా కెరియర్ సొల్యూషన్ ను సంప్రదించారని తెలిపారు. ఈ విషయంపై సంస్థ చైర్మన్ శిల్పా దేశ్పాండే, ఎండి ప్రశాంత్ శర్మ తన భార్యకు హెచ్1 వీసాను తెప్పిస్తామని చెప్పి ఆమె వద్ద నుంచి రూ.7 లక్షలు వసూలు చేశారన్నారు. అనంతరం రోజులు గడుస్తున్న వీసా ఇవ్వకపోవడంతో తమ డబ్బులను రిఫండ్ చేయాలని వారిని కోరార న్నారు. రిఫండ్ చేసేందుకు ఒప్పుకున్న సంస్థ ప్రతినిధులు వారిని రోజుల తరబడి తిప్పుతూ... చివరకు ఫోన్లను స్విచాఫ్ చేసుకున్నారని తెలిపారు. జరిగిన మోసంపై వారు స్టేషన్ ను ఆశ్రయించగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. అనంతరం ఈస్ట్ జోన్ ఏసిపి శంకర్, ఇన్స్పెక్టర్ యు చంద్రశేఖర్ల సూచన మేరకు తాము రంగంలోకి దిగి జూన్ 6న ఇరువురిని అల్కాపురి లోని తమ అపార్ట్మెంట్లో అరెస్టు చేశామని తెలిపారు. ఈ మోసంపై వారిరువురిని లోతుగా విచారించగా, వీసాల పేరిట అనేక మందిని మోసం చేసి దాదాపుగా రూ. 78 లక్షలు కొట్టేసినట్టు తెలిసిందని అన్నారు. కేసును త్వరగా ఛేదించిన ఎస్సై షఫీ ఇతర పోలీస్ సిబ్బందిని ఏసిపి శంకర్ అభినందించినట్లు తెలిపారు.



కాప్రా, మేజర్ న్యూస్..శ్రీరంగగిరిపై రంగనాథస్వామి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు ఉదయం సుప్రభాత సేవతో నేటి ఉత్సవ కార్యక్రమం మొదలైంది.ఉదయం ప్రభాత ఆరాధన అనంతరం తిరుప్పావై, ప్రాబోదకి ఆరగింపు చేశారు ధ్వజారోహణం కార్యక్రమానికి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు.జె.ప్రభుదాస్ .దేవేందర్ రెడ్డి స్వామివారి సేవా కైంకర్యంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు ,ఆకుల మహేందర్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారయ్యశర్మకు సత్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్న్యూస్ : సిద్దేంద్ర ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు కళాప్రవంతి డా.దేవసేన ఆధ్వర్యంలో 42వ వార్షికోత్సవ వేడుకలు పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మికవేత్త వశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మను ఘనంగా సత్కరించారు.రేణుక ప్రభాకర్ శిష్యబృందం చే కూచిపూడి నృత్యోత్సవం జరిగింది. డా.ఈదా శ్యామ్యూల్రెడ్డి,శ్రీకాంత్రెడ్డిలు అతిథులుగా పాల్గొన్నారు.

## పాలెం వెంకన్న దేవాలయానికి నోట్ల లెక్కింపు యంత్రం బహుకరణ...



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మేల్ మంగా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయానికి శుక్రవార నాడు తాడూరు మండలం సిరసవాడ గ్రామానికి చెందిన జున్నా బస్వి రెడ్డి,మాధవి దంపతులు ఆలయ సేవకు నోట్లలెక్కింపు యంత్రాన్ని ఆలయ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి ద్వారా ఆలయ అర్చకులకు అందజేశారు.స్వామివారి సేవలో తరిస్తూ మొక్కులు, ముడుపుల ద్వారా భక్తులు అందిస్తున్నారని ఆలయ దినదినాభివృద్ధికి తోడ్పడుతున్న భక్తులందరికీ స్వామివారి అనుగ్రహం,కృపా కటాక్షాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రవి రామానుజచార్యులు అర్చకులు జయంత్ కుమార్,సొప్పరి బాలస్వామి, గాడి సురేందర్, బొనసి కురుమయ్యా,ఆలయ సిబ్బంది బాబయ్యా,ఆర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### దాతృత్వం చాటుకున్న తహసిల్దార్ నాన్య నాయక్



నవాబ్ పేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కూచూరు,దొడ్డిపల్లి గ్రామానికి చెందిన అనాథ విద్యార్థిని వైష్ణవి ఉన్నత చదువులు చదువుకోవడానికి తహసిల్దార్ నాన్య నాయక్ తన సహకారం అందించారు. గతంలో మండల కేంద్రంలోని కెజిబివిని సందర్శించిన అప్పటి జిల్లా కలెక్టర్ వెంకట్ రావు వైష్ణవి చదువులో చురుకైన విద్యార్థిని అని ఆమె అనాథ అని తెలుసుకొని ఉన్నత చదువుల కోసం సహకారం అందిస్తానని, ఎంత చదివిన తానే ఖర్చులు భరిస్తానని అప్పట్లో హామీ ఇచ్చారు. వెంకట్ రావు బదిలీపై వెళ్లడంతో శుక్రవారం విద్యార్థిని వైష్ణవి తన నాయనమ్మ పిట్టెలి లక్ష్మమ్మతో కలిసి ఎమ్మార్వో నాన్య నాయక్ ను కలిసి తమ దీనస్థితిని వివరించారు. ఆ విద్యార్థిని ధీనగాథ విని చలించిపోయిన తహసిల్దార్ వెంటనే విద్యార్థిని చదువుకోవడానికి అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు గైడ్లు పెన్నులు, పెన్సిల్లు, ప్యాడ్, స్కూల్ బ్యాగ్ తదితరాలను వితరణ చేసి తన ఉదారతను చాటుకున్నారు.

## శ్రీశ్రీశ్రీ మదన గోపాలస్వామి ఆలయాన్ని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ సీతారామరావు దంపతులు





**మేజర్ న్యూస్ పెంట్లవెల్లి :** ఈరోజు పెంట్లవెల్లి మండల కేంద్రంలోని జటప్రోలు గ్రామంలో శ్రీ మదనగోపాల స్వామి ఆలయాన్ని అడిషనల్ కలెక్టర్ సీతారామారావు శుక్రవారం దర్శించుకున్నారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకోని ఆలయ గర్భగుడి లో ప్రత్యేక పూజలు చేశారు. జటప్రోలు సంస్థానం మరియు ఆలయ విశిష్టతను ఆలయ అర్చకుడు అడిషనల్ కలెక్టర్ కు వివరించారు అతి పురాతనమైన శ్రీ మదన గోపాల స్వామి ఆలయాన్ని సందర్శించు కోవడం పట్ల అడిషనల్ కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. తదనంతరం గ్రామ ప్రజలు ప్రసిద్ధి చెందిన 21 శివాలయాలు ఉన్న ఎవరు పట్టించుకోవడం లేదు ఎండోమెంట్ లో ఉన్న ఈ ఆలయాలను నిధులు తెప్పించి చూడదగ్గ ప్రదేశంగా చేయాలని అడిషనల్ కలెక్టర్ ను గ్రామ ప్రజలు కోరారు. అడిషనల్ కలెక్టర్ తక్షణమే ఎండోమెంట్ అధికారులతో మాట్లాడడం జరిగింది. అనంతరం ఆలయ అర్చకుడు ఆదిత్య చార్యులు అడిషనల్ కలెక్టర్ ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సీతారామారావు దంపతులు మరియు మండల గిర్దవరి శివన్న గౌడ్, నాగిరెడ్డి, కృష్ణయ్య, పెద్ద శీను, గోపాల్, నరేందర్, చిన్న కురుమయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కు ఏకరూప దుస్తులు అందజేత



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** పాఠశాలలో పునః ప్రారంభమైన నాటికి విద్యార్థుల యొక్క ఏకరూప దుస్తులను ఆయా పాఠశాలకు తప్పనిసరిగా అందించాలని మండల మహిళా సంఘాల సభ్యులకు డిపిఎం వెంకటేష్ సూచించారు. శుక్రవారం తెల్కపల్లి మండల విద్యా వనరుల కేంద్రం నందు 10 పాఠశాలలకు సంబంధించిన 468 విద్యార్థుల యొక్క ఏకరూప దుస్తులను మండల విద్యాధికారి చేతుల మీదుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. అనంతరం మండల విద్యాధికారి చంద్రుడు మాట్లాడుతూ ఈ ఏకరూప దుస్తులను విద్యా సంవత్సరం పాఠశాలలు పునః ప్రారంభమయ్యే రోజున విద్యార్థులకు అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపియం వెంకటేష్, మండల విద్యాధికారి చంద్రుడు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మహిళా సమాఖ్య ఏపీఎం నిరంజన్, సిసిఎస్ నిరంజన్, సుజాత,మమత మహిళా సంఘాల సభ్యులు భాగ్యలక్ష్మి, విజయ, ప్రసన్న, లిఖిత ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి లింగాలలో కూలీన పూరిల్లు



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పూరీల్లు కూలిపోగా, ప్రమాదాన్ని గుర్తించి ఇంట్లో నుంచి ఆ కుటుంబ సభ్యులు బయటకు రావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మూడు రోజుల నుంచి రాత్రి వేళలో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తుండగా లింగాలలోని ఒకటో వార్డు లోని పదిరే ఈశ్వరయ్యకు చెందిన ఇల్లు కూలిపోవడంతో నిరుపేద కుటుంబం కట్టుపట్టలతో వీధిన పడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ ఉపసర్పంచ్ భర్త ,కాంగ్రెస్ నాయకులు కొండమోని సత్యం ముదిరాజ్ కూలిపోయిన ఇల్లు పరిశీలించారు. బాధితులతో కలిసి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ ఉమకు శుక్ర వారం వినతిపత్రం అందజేశారు. ఆర్ ఐ కూలిన ఇల్లును పరిశీలించి బాధితుల నుండి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సత్యం ముదిరాజ్ మాట్లాడుతూ నిరాశ్రయులైన ఈశ్వరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఇల్లు కూలిన సంఘటన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుండి సహకార ఆదే విధంగా చూస్తానని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు.

## పాఠశాలలకు ఏకరూప దుస్తుల పంపిణీ



బిజినపల్లి మేజర్ న్యూస్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులను స్వయం సహాయ మహిళా సం మాల ఆధ్వర్యంలో కుట్టి సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేసినట్లు డీపీఎం అరుణాదేవి తెలిపారు. మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి సమాఖ్య భవనంలో మహిళ శక్తి కుట్టు కేంద్రం సభ్యులు శుక్రవారం కుట్టడం పూర్తైన ఏకరూప దుస్తులను అందజేసినట్లు తెలి పారు. ముందుగా వెల్గొండ, మంగనూర్, గౌరారం, శ్రీవాణి విద్యాలయం, వట్టెం, రూపుల తాండ, వైఎస్ కాలనీ, గౌరారం ఉర్దు మీడియం పాఠశాల్లోని 524 మంది విద్యార్థులకు అవసరమైన దుస్తులను అందజేసినట్లు ఆమె తెలిపారు. 309 బాలికల, 215 బాలురకు సరిపడ ఏకరూప ద స్తులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఆమె వెంట ఏపీఎం రజిత, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాంతినగర్ కేంద్రంలో అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సెక్రెటరీ మాజీ శాసనసభ్యులైన డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ గడచిన పదేళ్ల బి ఆర్ఎస్ పాలనలో అలంపూర్ ప్రాంతం ఏమాత్రం అభివృద్ధి చెందలేదని ప్రజల సమస్యలను పక్కనపెట్టి అక్రమ దందాలతో బి ఆర్ఎస్ నాయకులు ధనార్జన చేసుకున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో నేను ఓడిపోయినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇచ్చిన అలంపూర్ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. వచ్చే జూలై నెల పదో తేదీ వరకు అలంపూర్ నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని .మల్లమ్మ కుంట, పంచాయతీరాజ్ రోడ్లు ఆర్ అండ్ బి రోడ్లకు భారీ బడ్జెట్ను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిందని అల్లంపూర్ తాలూకాలో ఏది కావాలన్నా ప్రజలకు కొదవ ఉండదని సంపత్ కుమార్ హామీ ఇచ్చారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అలంపూర్ నియోజకవర్గంలోనే కాక రాష్ట్రమంతట భారీ విజయం సాధిస్తుందని సంపత్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456